గుంటిపల్లిలో యాకూబ్ అలీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

యాకూబ్ అలీ కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

నిడమనూరు, మార్చి 14 : మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ యాకూబ్ అలీ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎం.సీ.కోటిరెడ్డి గుంటిపల్లిలోని యాకూబ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్సీ వెంట మాజీ సర్పంచ్ మేరెడ్డి వెంకట్‌రెడ్డి, నిడమనూరు పీఏసీఎస్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్, కేఎస్ఎన్.రాజు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యం మెరుగునకు కృషి

- ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, మార్చి 14 : మండల వ్యాప్తంగా ప్రతి గ్రామానికి అనుసంధానంగా ఉన్న రోడ్లకు మహర్దశ కల్పించి రవాణా సౌకర్యం మెరుగుపర్చేందుకు తమ వంతు కృషి చేస్తామని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని మాధారం కలాన్ గ్రామం నుంచి ఇటుకుల పహాడ్‌కు వెళ్లే రోడ్డు నిర్మాణ పనుల శిలాఫలకాలను శుక్రవారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, సుధాకర్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

మునుగోడులో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకొండలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఇది ప్రజాపాలన కాదు.. నియంతృత్వ పాలన

- భయంతోనే బీఆర్ఎస్ గొంతునొక్కే ప్రయత్నం
- మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి
- జగదీశ్‌రెడ్డి అసెంబ్లీ సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా అన్నిచోట్ల నిరసన

మిర్యాలగూడ, మార్చి 14 : రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదని, నియంతృత్వ పాలన అని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సూచన మేరకు శుక్రవారం పట్టణంలోని రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి సాగర్‌రోడ్డు అంబేద్కర్ విగ్రహం వరకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి రోడ్డుపై బైఠాయించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సస్పెన్షన్‌ను నిరసిస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమీషన్లు, ఢిల్లీకి పంపే మూటలు సభలో చర్చకు రావొద్దనే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై ప్రభుత్వం దుశ్చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. ప్రజా కోర్టులో కాంగ్రెస్‌కు శిక్ష తప్పదన్నారు. ఒక్క గొంతు నొక్కినంత మాత్రాన పోరాటం ఆగదని, ప్రభుత్వ వైఫల్యాలను సభలో, బయట నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎండి.మోసిన్‌అలీ, ధనావత్ చిట్టిబాబునాయక్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, పాలుట్ల బాబయ్య, ధనావత్ బాలాజీనాయక్, చిర్ర మల్లయ్యయాదవ్, ఎండి.మగ్దూంపాషా, సాధినేని శ్రీనివాస్, ఎండి.షోయబ్, తిరుమలగిరి వజ్రం, ఎండి.మాజిద్, ఆంగోతు హాతీరాంనాయక్, కట్టా మల్లేశ్‌గౌడ్, పీసీకె.ప్రసాద్, జెర్రిపోతుల రాములుగౌడ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, సందేశి అంజన్‌రాజు, ఎర్రమళ్ల దినేశ్, చందూ యాదవ్, దుర్గాప్రసాద్, నంద్యాల శ్రీరాంరెడ్డి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం

చందంపేట(దేవరకొండ): మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ బస్టాండ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేతావత్ రవీందర్‌నాయక్, రమావత్ రమేశ్‌నాయక్, బొడ్డుపల్లి కృష్ణ, చంద్రమౌళి, లక్ష్మణ్, మధు, మైనంపల్లి ప్రవీణ్, ఎస్‌కే.జమీర్‌బాబా, ఖాదర్‌బాబా, గండూరి లక్ష్మణ్, బాబా, పులిజాల జాని, పరమేశ్, పి.హరికృష్ణ, వెంకట్, వడ్త్యా గణేశ్, గోపి, శ్రీను, జాఫర్, శోభన్ పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రశ్నిస్తుండగా ఒక చిన్న పదాన్ని పట్టుకొని సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు మందుల సత్యం, పగిళ్ల సతీశ్, ఈద శరత్‌బాబు, మారగోని అంజయ్య, మేకల శ్రీనివాస్‌రెడ్డి, మాదనబోయిన పరమేశ్, బోయ లింగస్వామి, యడవల్లి సరేశ్, దోటి కరుణాకర్, అయితగోని విజయ్, ఐతరాజు పర్వతాలు, సింగం సైదులు, బండారు శ్రీనివాస్, జంగిలి సాంబయ్య, దుబ్బ రాజశేఖర్, జీడిమెట్ల జలంధర్, పందుల రాజేశ్, దొమ్మటి శ్రీను, సురిగి రవి, నందిపాటి వెంకన్న, దండు మహేశ్, యాదగిరి, వెంకన్న పాల్గొన్నారు.

నకిరేకల్‌లో రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు

జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

నకిరేకల్ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జడదీశ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ డిమాండ్ చేశారు. సస్పెండ్‌ను నిరసిస్తూ నకిరేకల్ పట్టణంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ పట్టణాధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, ఊట్కూరి ఏడుకొండలు, మేకల రమేశ్, చెరుకు వెంకటాద్రి, బొడ్డు వెంకన్న, మేకల దేవయ్య, జెర్రిపోతుల అంజయ్య, చౌగోని శంకర్, వంటెపాక సుందర్, వెంకన్న, అంజయ్య, కృష్ణ, బ్రాహ్మణ చారి పాల్గొన్నారు.

నల్లగొండ : మాజీ ఎమ్మెల్యే కంచర్లకు రంగులు పూస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండలో హోలీ సంబురాల్లో పాల్గొన్న జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

నల్లగొండ కలెక్టర్ బంగ్లాలో నృత్యం చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి దంపతులు, ఎస్పీ శరత్ చంద్ర పవార్ దంపతులు

ఘనంగా హోలీ

- సంబురాల్లో కలెక్టర్, ఎస్పీ, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా పత్రినిధులు

రామగిరి, మార్చి 14 : హోలీ పండుగను జిల్లాలోని అన్నిచోట్లా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. రంగులను చల్లుకుంటూ, యువత చిందులు వేశారు. ఉద్యోగులు, యువత, విద్యార్థులు సందడి చేశారు. నల్లగొండ వీటీకాలనీలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నివాసంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డితో పాటు ఆ పార్టీ శ్రేణులు, హోలీ అడారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ ఇలా త్రిపాఠి –ఐఏఎస్ భవేశ్ మిశ్రా దంపతులు, ఎస్పీ శరత్ చంద్రపవార్ దంపతులు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నివాసంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ రెగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్, గణేశ్, చోల్లేటి రమేశ్, కాసోజు విశ్వనాథం, కౌకూరి వీరాచారి, వజ్జ శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలోని అయా గ్రామాల్లో గురువారం రాత్రి కామ దహనం నిర్వహించి శుక్రవారం ఉదయం హోలీ అడారు. ఎస్ఐ రామ్మూర్తి, పసునూరి యుగేందర్‌రెడ్డి, గంధం సురేశ్, ఉట్కూరి వేమన్‌రెడ్డి పాల్గొన్నారు.

చందంపేట(దేవరకొండ) : మండలంలోని హోలీ వేడుకల్లో బంజార సంఘం నాయకులు పాండునాయక్, బుజ్జినాయక్, గోపాల్ సింగ్, వెంకట్రావు, ధర్మానాయక్, రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలో గిరిజన ఉపాధ్యాయ, ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. బంజారా నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంగం జిల్లా అధ్యక్షుడు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, టీజీయూఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాణావత్ సైదులు నాయక్, ఎంఈఓలు బాలూనాయక్, బాలాజీనాయక్, రవినాయక్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలంలో ఎస్ఐ సతీశ్‌రెడ్డి స్థానిక యువకులతో కలిసి హోలీ ఆడారు.

కట్టంగూర్ : మండలంలో మాజీ జడ్పీటీసీలు తరాల బలరాములు, మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు వడ్డె సైదిరెడ్డి, పోగుల నర్సింహ, పెద్ది బాలనర్సయ్య. పనస సైదులు, రెడ్డిపల్లి మనోహర్, అంతటి శ్రీను, గోగు సైదులు, చెరుకు నర్సింహ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలో జరిగిన వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులామాధవరెడ్డి, మాజీ జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మండలాధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌యాదవ్ నాయకులుపాల్గొన్నారు.

నల్లగొండలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చాడ కిషన్‌రెడ్డి

మిర్యాలగూడలో గిరిజనులతో కలిసి హోలీ ఆడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడలో గిరిజనులతో కలిసి హోలీ ఆడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

త్రిపురారం : హోలీ సంబురాల్లో పాల్గొన్న త్రిపురారం బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

కట్టంగూర్‌లో హోలీ సంబరాల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ బలరాములు, బీఆర్ఎస్ నాయకులు

శాలిగౌరారంలో : హోలీ ఆడుతున్న మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శేఖర్‌బాబుగౌడ్

నిడమనూరు : త్రిపురారం మండల కేంద్రంలో కుటుంబ సభ్యులతో హోలీ సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య

నల్లగొండ : రాక్‌హిల్స్‌కాలనీలో హోలీ వేడుకలు

మొదటి ప్రయత్నంలోనే రుచితకు గ్రూప్- 1 ఉద్యోగం

తల్లిదండ్రులతో ఎల్లిబోయిన రుచిత

కొండమల్లేపల్లి, మార్చి 14 : కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన ఎల్లిబోయిన రవి, శోభ దంపతుల కుమార్తె రుచిత నేడు విడుదలైన గ్రూప్ –1 ఫలితాల్లో మొదటి ప్రయత్నంలోనే 502.5 మార్కులు సాధించింది. రుచిత పట్టణంలోని నాగార్జున గ్రామర్ స్కూల్‌లో 1 నుంచి మూడో తరగతి, 4 నుంచి 8వ తరగతి వరకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో, 9,10, ఇంటర్ హైదరాబాద్‌లో చదివింది. గ్రూప్ –1 ఉద్యోగం సాధించిన రుచితకు తల్లిదండ్రులు, పట్టణ వాసులు అభినందనలు తెలిపారు.

చండూరు టూ నార్కట్‌పల్లి వయా మునుగోడుకు బస్సు

- ఆర్టీసీ కంట్రోలర్ సామ రాజిరెడ్డి

చండూరు టూ నార్కట్‌పల్లి వెళ్లే బస్సు

చండూరు, మార్చి 14 : చండూరు నుంచి నార్కట్‌పల్లికి మునుగోడు మీదుగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు మండల ఆర్టీసీ కంట్రోలర్ సామ రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్కట్‌పల్లి డిపోకు చెందిన ఈ బస్సు చండూరు నుంచి ప్రతి రోజూ ఉదయం 8, 11 గంటలకు, మధ్యాహ్నం 2, సాయంత్రం 5 గంటలకు మొత్తం 4 ట్రిప్పులు మునుగోడు మీదుగా వెళ్తుందని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట, మోత్కూరు, సూర్యాపేట, విజయవాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు. చండూరు నుంచి ఉదయం 10గంటలకు బోడంగిపర్తి, మునుగోడు మీదుగా నల్లగొండకు, మధ్యాహ్నం 1గంటకు నాంపల్లి మీదుగా మల్లేపల్లికి దేవరకొండ డిపో నుంచి బస్సు నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

యాపిల్ సాగుపై అవగాహన పెంచుకోవాలి : చంద్రశేఖర్‌రెడ్డి

యాపిల్ సాగును పరిశీలిస్తున్న హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

హాలియా, మార్చి 14 : యాపిల్ సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో యాపిల్ సాగును శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రత్యామ్నాయ, ఆదాయాన్ని చేకూర్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైకాని లక్ష్మయ్య, కోట నాగిరెడ్డి, నాగారాజు, హానుమంతురెడ్డి, సైదులు ఉన్నారు.

కొండచిలువలు సంచారం.. భయాందోళనలో జనం

గొర్రెను మింగడానికి ప్రయత్నిస్తున్న కొండచిలువ

తిరుమలగిరి(సాగర్), మార్చి 14 : మండలంలోని చింతలపాలెం గ్రామంలోని అటవీ ప్రాంతంలో కొండ చిలువల సంచారం ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. గొర్రెలు, మేకల కాపరులకు ఇటీవల కొండ చిలువలు కనిపిస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం సమీప అటవీ ప్రాంతంలో గొర్రె మేస్తుండగా కొండచిలువ దాడి చేసింది. గొర్ల కాపరి అప్రమత్తమై తరిమికొట్టడంతో గొర్రెను వదిలేసింది.

లక్కీ డ్రా తీసి గిఫ్ట్ ఇస్తాం అంటే నమ్మొద్దు : రఘునందన్

మాల్, మార్చి 14 : లక్కీ డ్రా తీసి గిఫ్ట్ ఇస్తామని ఫోన్ నంబర్ అడిగితే నమ్మి ఇవ్వొద్దని వినియోగదారుల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ తాసీల్దార్ మాచన రఘునందన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సినిమా టాకీస్‌లు, పెట్రోల్ బంక్‌ల వద్ద లక్కీ డ్రా తీసి గిఫ్ట్ ఇస్తామని మోసాలకు పాల్పడుతున్నారని, ఫోన్ నంబర్లు తెలియని వ్యక్తులకు ఇవ్వొద్దని సూచించారు. డ్రాలో గెలుపొందారని పలు విధాలుగా మోసం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలి : సాంబశివరావు

మిర్యాలగూడటౌన్, మార్చి 14 : ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరూ వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల సంఘం మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి చీతిరాల సాంబశివరావు అన్నారు. పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్చి15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకోనున్నట్లు పేర్కొన్నారు.

బీసీ గురుకులంలో సీటు కోసం దరఖాస్తులు

మిర్యాలగూడ రూరల్, మార్చి 14 : మండలం పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లోని దామరచర్ల బాలికల బీసీ గురుకుల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి గాను 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో నూతన నగరం ఫ్యూచర్ సిటీ శ్రీశైలం హైవే మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్స్ కలవు. 100 చ.గజాలు 6 లక్షలు మాత్రమే... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 100% రిటర్న్స్... EMI కలదు. Cont: 8008091512.
NT-330716

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | రామన్నపేట : 9182777638

ప్రొఫెసర్ ఆకుల రవిని సన్మానిస్తున్న దృశ్యం

డిజిటలైజేషన్ వైపు అడుగులు వెయాలి : ఆకుల రవి

రామగిరి, మార్చి 14 : మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటలైజేషన్ వైపు అవగాహన పెంచుకుని ముందుకు సాగాలని ఎంజీయూ ప్రొఫెసర్, శాతవాహన వర్సిటీ కామర్స్ డీన్ ఆకుల రవి అన్నారు. కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ వాణిజ్యశాస్త్రం ఆధ్వర్యంలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ క్యాటలిస్ట్ ఇన్ బిజినెస్ డెవలప్‌మెంట్ అనే అంశంపై నిర్వహించిన జాతీయ సెమినార్‌కు ఆయన విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడారు. ముగింపులో సెమినార్ నిర్వాహకుడు డాక్టర్ హరికాంత్ ఆధ్వర్యంలో ఆకుల రవిని సన్మానించి జ్ఞాపిక అందచేశారు.

హెచ్ఎండీఏ పరిధిలోకి 14 గ్రామాలు

మర్రిగూడ, మార్చి 14 : హెచ్ఎండీఏ పరిధిని విస్తరించేందుకు మండలంలోని 14 గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి కలువనున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు వరకు గల గ్రామాలను విలీనం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలుస్తున్నది. మండలంలోని భట్లపల్లి, దామెరభీమనపల్లి, ఇందుర్తి, ఖుదాబక్షిపల్లి, కొండూరు, లెంకలపల్లి, మర్రిగూడ, మేటి చందాపురం, సరంపేట, తమ్మడపల్లి, తిరుగండ్లపల్లి, వట్టిపల్లి, వెంకేపల్లి, యరగండ్లపల్లి గ్రామాలను హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) కలుపుకుంటున్నట్లు ప్రభుత్వం జీఓ విడుదల చేసింది.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మాడ్గులపల్లి, మార్చి 14 : మండలంలోని కల్వలపాలెం గ్రామంలో గల పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు గురువారం రాత్రి పట్టుకున్నారు. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కల్వలపాలెం గ్రామానికి చెందిన వల్లంపట్ల గోపి, చిట్యాల సురేశ్ ఎలాంటి అనుమతి లేకుండా రాత్రి సమయంలో తమ ట్రాక్టర్లతో వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు గోపి, సురేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.